రిపోర్టర్లు కావలెను

ప్రకాశం జిల్లాలో
'జాతీయ వార్త' తెలుగు దినపత్రికలో
పనిచేసేందుకు ఆసక్తి ఉన్న
రిపోర్టర్లు సంప్రదించగలరు

9908862557



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

ప్రకాశం
జిల్లా వార్తలు

మంగళవారం | 17-3-2026 | ప్రకాశం | సంపుటి: 3 సంచిక: 617 పేజీలు: 2 వెల: రూ.7




# మార్కాపురం జిల్లాకు.. కాటమరాజు జిల్లాగా.. పేరు మార్చాలి

- ఇది ఆ మహనీయుడికి ఇచ్చే గౌరవం
- యాదవుల ఆరాధ్య దైవం కాటమరాజు
- నామకరణం చేసే వరకూ ఉద్యమించాలి
- కాటమరాజు జిల్లా సాధన సమితి సభ్యులు
- ఒంగోలు కలెక్టరేట్ వద్ద ధర్నా
- డీఆర్వో ఓబులేసుకు వినతిపత్రం అందజేత



**ఉలవపాడు, మార్చి 16 (జాతీయ వార్త):** మార్కాపురం జిల్లాకు 'కాటమరాజు జిల్లా'గా నామకరణం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఒంగోలు కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. కాటమరాజు జిల్లా సాధన సమితి సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్న కార్యక్రమంలో యాదవ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు మిరియం శ్రీనివాసులు మాట్లాడారు. రాష్ట్రంలో ఇప్పటికే అనేక జిల్లాలకు ప్రముఖుల పేర్లు పెట్టారని తెలిపారు. ఎంతో ఘనమైన చరిత్ర కలిగిన ప్రస్తుత మార్కాపురం ప్రాంతానికి, కనిగిరిని కేంద్రంగా చేసుకుని పరిపాలన చేసిన యాదవుల ఆరాధ్యదైవం కాటమరాజు పేరు పెట్టాలన్నారు. ఇది ఆ మహనీయుడికి ఇచ్చే గౌరవమని తెలిపారు. కార్యక్రమ నిర్వాహకులు, అఖిల భారత యాదవ మహాసభ మాజీ ప్రధాన కార్యదర్శి చల్లా హరినారాయణ మాట్లాడుతూ మార్కాపురం ప్రాంతంలో ప్రజల ఆరాధనతో నిలిచిన కాటమరాజు గుడి ఆయన త్యాగాలు, పోరాటాలకు ప్రతీకగా నిలుస్తోందన్నారు. ఆ ప్రాంత చరిత్ర, విశ్వాసం కాటమరాజుతో ఉన్న అనుబంధాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నందున మార్కాపురం జిల్లాకు "కాటమరాజు జిల్లా"గా నామకరణం చేయాలని కోరారు. ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్ మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశం ప్రాంతానికి కాటమరాజు ప్రాముఖ్యత ఎంతో ఉందన్నారు. జనసేన పార్టీ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, యాదవ సంఘం సీనియర్ నాయకులు జడబాల నాగేంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక జిల్లాలకు మహనీయుల పేర్లు వారి ప్రాముఖ్యతను బట్టి నామకరణం చేసినట్లు గుర్తుచేశారు. మార్కాపురం జిల్లాకు కూడా సుదీర్ఘ చరిత్ర కలిగిన వీరుడైన కాటమరాజు పేరును పెట్టాలని కోరుతూ జనసేన పార్టీ తరఫున కృషి చేస్తానని తెలిపారు. బీజేపీ ఒంగోలు పట్టణ మాజీ అధ్యక్షులు చల్లా రాజాధనవర్మ మాట్లాడుతూ యాదవ నాయకులు ఐక్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని తెలిపారు. మార్కాపురం జిల్లాను కాటమరాజు జిల్లాగా ప్రకటించే వరకు ఈ ఉద్యమాన్ని కొనసాగించాలని సూచించారు. వైఎస్ఆర్‌సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు బోట్ల సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్రంలో యాదవుల హక్కుల కోసం పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. మార్కాపురానికి కాటమరాజు జిల్లా నామకరణం చేయడంలో ప్రభుత్వం చిత్తశుద్ధి చూపాలని కోరారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బంకా చిరంజీవి మాట్లాడుతూ చారిత్రకంగా, భావోద్వేగపరంగా మార్కాపురానికి కాటమరాజు జిల్లాగా పేరు పెట్టడం సముచితమని పేర్కొన్నారు. యాదవ జేసీ జిల్లా అధ్యక్షుడు చిరుమామిళ్ల గోపికృష్ణ యాదవ్ మాట్లాడుతూ మార్కాపురానికి కాటమరాజు జిల్లాగా నామకరణం చేయాలనేది కేవలం జిల్లాలోని యాదవుల కోరిక మాత్రమే కాదని, రాష్ట్రంలోని ప్రతి యాదవుని కోరిక అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన జిల్లాలోని యాదవులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ నాయకులు బొడ్డు వెంకటేశ్వర్లు, దూళ్ల అప్పారావు, మిరియం అంజిబాబు, నాగం శేషయ్య, పెద్దన్న, కుట్టుబోయిన కోటేశ్వరరావు, మందపల్లి శ్రీనివాసరావు, శివాజీ, కోళ్లబోయిన నాగేశ్వరరావు, దాసరి సుందరం, బత్తుల ప్రసాద్, ఠాగూర్, బాలకోటయ్య, ఆవుల మహేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ గ్రీవెన్స్ కార్యాలయంలో డీఆర్ఓ ఓబులేసుకు మార్కాపురం జిల్లాకు 'కాటమరాజు జిల్లా'గా నామకరణం చేయాలని అర్జీ అందజేశారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక





# పొట్టి శ్రీరాములు.. మహోన్నత వ్యక్తి

* సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ
* పొట్టి శ్రీరాములుకు నివాళి



**కందుకూరు, మార్చి 16 (జాతీయ వార్త):** పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలను కందుకూరు పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పెద్దబజారులో గల పొట్టిశ్రీరాములుకు సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ, పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు సహా పలువురు పార్టీ నేతలు, ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ హిమవంశీ మాట్లాడుతూ తెలుగు మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రం ఉండాలన్న సంకల్పంతో 58 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన గొప్ప వ్యక్తి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఎలాంటి పదవిలో లేకపోయినప్పటికీ, ప్రజల మేలుకోరి జీవితాన్ని ఫణంగా పెట్టారని అన్నారు. ఆయనను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని సబ్ కలెక్టర్ కోరారు. పట్టణ టిడిపి అధ్యక్షుడు మల్లేశ్వరరావు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు త్యాగానికి గుర్తుగా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజధాని అమరావతిలో 58 అడుగుల భారీ కాంస్యవిగ్రహాన్ని, స్మృతివనాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. పొట్టి శ్రీరాములు జీవితం మనందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల టీడీపీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, ఆర్యవైశ్య నాయకులు మురారిశెట్టి వెంకట సుధీర్, డాక్టర్ మల్లికార్జున కాకుమాని ప్రవీణ్, మురారిశెట్టి శ్రీకాంత్, కోట కిషోర్, కోట నరసింహం, టిఎస్ శ్రీను, వేమూరి సుధాకర్, దేసు వెంకటేశ్వర్లు, మురారిశెట్టి వెంకటేశ్వర్లు, తట్టవర్తి శివ, కంకణాల వెంకటేశ్వర్లు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, రాష్ట్ర ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, కంద్రా మాల్యాద్రి, షేక్ రూబీ, గొంది నరసింగరావు, నియోజవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ముచ్చు శ్రీనివాసరావు, నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు అల్లం వెంకటేశ్వర్లు, ముచ్చు వేణు, చుండూరి శ్రీను, మేడా మల్లికార్జున, గుమ్మా శివ, భవనాసి వెంకటేశ్వర్లు, మచ్చా మనోహర్, అన్ని వార్డుల అధ్యక్షులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములుకు నివాళి

**ఉలవపాడు, మార్చి 16 (జాతీయ వార్త):** అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా ఉలవపాడు గ్రామంలో ఆర్యవైశ్యులందరూ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ బాపరపల్లి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఒక జాతి చరిత్రను ఆ జాతిలో వస్తున్న కొత్త తరాలకు ఎప్పటికప్పుడు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఏ జాతి పురోగమించాలన్నా ఆ జాతి నిర్మాణంలో త్యాగాలు చేసిన మహనీయుల పాత్రను తరతరాలకు తెలియజేయడం ముఖ్యమని చెప్పారు. అందుకే 125 సంవత్సరాల తర్వాత కూడా పొట్టి శ్రీరాములు జయంతిని మనం ఘనంగా చేసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ బలస సురేష్ కుమార్, సెక్రెటరీ పొన్నూరు రామాంజనేయులు, జాయింట్ సెక్రెటరీ దివ్యానంద గుప్త, ట్రెజరర్ మేడ అర్జున్ కుమార్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.






## త్యాగశీలి.. పొట్టి శ్రీరాములు

**ఒంగోలు, మార్చి 16 (జాతీయ వార్త):** ఒంగోలు నగరంలోని ప్రకాశం భవన్‌లో పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలను టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఒంగోలు నగరంలోని సి.వి.ఎన్ రీడింగ్ రూమ్‌లో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి కూటమి ప్రజాప్రతినిధులు, అధికారులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ, తెలుగు ప్రజల భాషా గౌరవం, ఆత్మగౌరవం కోసం తన ప్రాణాలను అర్పించిన మహానుభావుడు పొట్టి శ్రీరాములని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాజబాబు, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, ఉడా చైర్మన్ రియాజ్, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అమరజీవి త్యాగం చిరస్మరణీయం

**కందుకూరు, మార్చి 16 (జాతీయ వార్త):** అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతిని పామూరు రోడ్డులోని వైసీపీ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి వైసీపీ నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం సాగించిన పోరాట స్ఫూర్తి ఇప్పటికీ ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు చిరస్మరణీయమన్నారు. ఆశయ సాధన కోసం ఆయన చూపిన పోరాట పటిమ, స్ఫూర్తి యువ తరానికి ఎంతో ఆదర్శనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, వాణిజ్య విభాగం నియోజకవర్గం అధ్యక్షులు కందగడ్డల వెంకటేశ్వర్లు, వాణిజ్య విభాగం పట్టణ అధ్యక్షులు నాగ సూరి శ్రీనివాసులు, జిల్లా జనరల్ సెక్రెటరీ తోకల కొండయ్య, రాష్ట్ర బూత్ కమిటీ జాయింట్ సెక్రెటరీ గణేశం గంగిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు గేరా మనోహర్, రాష్ట్ర ఇంటలెక్చువల్ అధికార ప్రతినిధి వల్లూరి కోటేశ్వరరావు, సీనియర్ నాయకులు బద్దిపూడి జయరావు, పట్టణ ఉపాధ్యక్షులు తల్లపనేని గోపి, కానాల శివప్రసాద్, దొడ్డం రెడ్డి మదన్మోహన్ రెడ్డి, ముస్లిం మైనారిటీ పట్టణ అధ్యక్షులు షేక్ రహీం, ట్రేడ్ యూనియన్ నాయకుడు షేక్ మస్తాన్, పట్టణ మహిళా అధ్యక్షురాలు కొత్తగొర్ల వసంతలక్ష్మి, నియోజకవర్గ అంగన్వాడి అధ్యక్షులు దేవరకొండ ఆదిలక్ష్మి, మహిళా నాయకురాలు తన్నీరు ధరణి పాల్గొన్నారు.





## భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలి

**ఉలవపాడు, మార్చి16 (జాతీయ వార్త):** భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలని, నాలుగు లేబర్ కోడ్‌లు అమలు నిలిపివేయాలని కోరుతూ ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.మోహన్ డిమాండ్ చేశారు. ఒంగోలు కార్మిక శాఖ అధికారికి సోమవారం మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్‌లు అమలు నిలిపివేయాలని కోరుతూ వచ్చేనెల 1న ధర్నా చేస్తున్నామన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను మోదీ ప్రభుత్వం రద్దు చేయడం దారుణమన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా పట్టించుకోలేదన్నారు. ప్రమాదానికి గురై మరణించిన భవన నిర్మాణ కార్మికుడికి గతంలో ఐదు లక్షలు పరిహారం చెల్లించేవారని, ప్రస్తుతం దాని ఊసే లేదన్నారు. గత ఏడు సంవత్సరాలుగా రాష్ట్ర వ్యాప్తంగా 42 వేల భవన నిర్మాణ కార్మికుల క్లైమ్‌లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు ఇచ్చే పరిహారం కూడా పెంచలేదన్నారు. తెలంగాణలో ప్రమాదానికి గురై మరణించిన భవనిర్మాణ కార్మికుడికి 10 లక్షల రూపాయలు పరిహారంగా ఇస్తున్నారని, ఏపీలో మాత్రం ఇవ్వడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఐయఫ్‌టియు జిల్లా నాయకులు కె.రామకృష్ణ, సీహెచ్ నరసింహారావు, వై.రామ్మోహన్, అఖిల భారత రైతు కూలి సంఘంజిల్లా నాయకులు వై.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## లింగసముద్రంలో ఇఫ్తార్ విందు



**లింగసముద్రం, మార్చి 16 (జాతీయ వార్త):** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా లింగసముద్రంలోని కెనరా బ్యాంకు మేనేజరు శేషగిరి, ఎస్సై జి.రాంబాబు స్థానిక ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. లింగసముద్రంలోని మసీదులో ఏర్పాటు చేసిన ఈ విందుకు బ్యాంకు అధికారులు, పోలీస్ సిబ్బంది, ముస్లిం పెద్దలు, యువకులు, చిన్నారులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారి మహేంద్ర, పోలీస్ సిబ్బంది ఆర్ఎంపీ వైద్యులు షేక్ షఫీ, రఫీ, జునేద్ పాల్గొన్నారు.

## పోలీస్ సేవలను సద్వినియోగం చేసుకోండి

* వేసవిలో డీహైడ్రేషన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
* జిల్లా ఎస్పీ హర్షవర్ధన రాజు

**సింగరాయకొండ, మార్చి16 (జాతీయ వార్త):** పోలీసులు అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన రాజు పిలుపునిచ్చారు. వేసవి కాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీహైడ్రేషన్‌కి గురికాకుండా చూసుకోవాలన్నారు. పోలీస్ సేవ ప్రజా సంబంధాలలో భాగంగా సోమవారం సింగరాయకొండ పోలీస్ స్టేషన్ వద్ద పోలీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిత్యం సింగరాయకొండ కేంద్రంగా చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలు ఇతర ప్రాంతాలకు ప్రయాణం చేస్తుంటారని అలాంటి వారికి పోలీసులు ఏర్పాటు చేసిన వేసవి చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు, సింగరాయకొండ సీఐ చావా హాజరత్తయ్య, సిబ్బంది పాల్గొన్నారు.



# వసతి గృహాల్లో మెరుగైన సౌకర్యాలు

* రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి
* ఎస్సీ బాలుర వసతి గృహం మరమ్మతుల తనిఖీ

**సింగరాయకొండ,మార్చి 16 (జాతీయ వార్త):** ప్రైవేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. సింగరాయకొండలో ఎస్సీ బాలుర వసతి గృహంలో జరుగుతున్న మరమ్మతులను సోమవారం మంత్రి స్వామి పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల నాణ్యతలో రాజీ పడొద్దన్నారు. మరమ్మత్తు పనులు త్వరితగతిన పూర్తి చేసి భవనాలను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ప్రభుత్వ వసతి గృహాల్లో కూడా అన్ని సౌకర్యాలు కల్పించి ప్రైవేటు సంస్థలకు దీటుగా విద్యార్థులు రాణించే వాతావరణం కల్పించామన్నారు. చరిత్రలోనే ఎన్నడు లేని విధంగా రూ.143 కోట్లతో రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలను ఆధునికరించామని మంత్రి పేర్కొన్నారు.





Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546